

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి


బుధవారం 21, మే 2025

www.prajajyothinews.com


## రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలు

- రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు
- విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలి
- మున్సిపల్ కమిషనర్ రమాదేవి






# మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదు రోడ్డు

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ప్రభుత్వ ఉద్దేశం
- 50 మంది స్వయం సహాయక మహిళలకు 50 లక్షల రూపాయలు ఇచ్చి యూనిట్లు ఏర్పాటు
- చర్లపల్లిలో సోలార్ విద్యుత్ యూనిట్ల ఏర్పాటు
- చర్లపల్లి గ్రామాన్ని దత్తత తీసుకొనున్న మంత్రి
- సోలార్ యూనిట్లద్వారా మహిళలు ఇంటి వద్ద నుంచి ఆదాయం సంపాదించవచ్చు: ఎమ్మెల్యే వేముల
- మహిళలు కాలు బయటపెట్టకుండా ఇంటి నుండి ఆదాయం సంపాదించవచ్చు: కలెక్టరు ఇలా త్రిపాటి




కట్టంగూరు మే 20 (ప్రజా జ్యోతి)మహిళలు తలుచుకుంటే సాధించలేనిది లేదని మహిళలు వంటింటికే పరిమితం కాదని రాష్ట్ర రోడ్డు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.మంగళవారం నాడు కట్టంగూరు మండలం ఐటిపాముల గ్రామంలో కోమటిరెడ్డి ప్రతిక్ ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో స్వభాగ్స్ ల్యాబ్స్ ఏర్పాటు చేసిన స్వచ్ఛ శక్తి ఆఫ్ గ్రిడ్ కో ఆపరేటివ్ సోలార్ బ్యాటరీ యూనిట్లను ప్రారంభించి,స్వచ్ఛ శక్తి కేంద్రం మహిళా సంఘాల మధ్య కుదిరిన ఒప ్పంద పత్రాలను అందజేయడం జరిగింది అనంతరము. అనంతరం మాట్లాడుతూ సౌర శక్తి వినియోగంతో విద్యుత్ ఉత్పత్తి చేసి ఆదాయం సంపాదించుకునేందుకు

## టీపీసీసీలో మునుగోడు నుంచి.. ఎంతమందికి అవకాశం..!?



- రాష్ట్ర కాంగ్రెస్ ను ప్రక్షాళన చేస్తున్న ఇన్చార్జి మీనాక్షి నటరాజన్
- పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులంటున్న మీనాక్షి నటరాజన్
- రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టుల్లో మునుగోడు నేపలకు అవకాశం ఉందా..!
- టిపిసిసి, నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్న నేతలు
- పార్టీ ప్రక్షాళన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు.!

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలకు విశ్వసనీయత పోయింది
- ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం
- అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు

మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్





## దగ్గరుండి... ప్రక్షాళన పనులు పర్యవేక్షిస్తూ....!

## ఆలేరు మండల సమైక్య నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక:

**ముఖ్య అతిథిగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి**

**నూతన నూతన కార్యవర్గ ఎన్నికలలో పాల్గొన్న జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి**



**ఆలేరు, మే 20( ప్రజాజ్యోతి):** ఆలేరు మండల సమైక్య నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక మంగళవారం ఆలేరు పట్టణంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మండల సమైక్య నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సమావేశానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల సమైక్య నూతన అధ్యక్షురాలుగా పటేల్ గూడెం గ్రామ సంఘం నుండి పిక్క మమత ఎన్నికయ్యారు. కొలనుపాక రెండవ సంఘ బంధం నుండి పారుపల్లి అరుణ కార్యదర్శిగా, టంగుటూరు రెండవ గ్రామ సంఘం నుండి ఆముదాల శ్రీలత కోశాధికారిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో మండలంలోని 23 గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జిల్లా స్థాయి ఎన్నికల పర్యవేక్షకుడిగా మల్లేశం (ఏపీఎం ఐబి) గారు సమీక్షించగా, మండల ఏపీఎం మీనా, సిసిసి సరస్వతి, మండల స్టాఫ్ అకౌంటెంట్, ఆపరేటర్ భాగ్య, రజితలు హాజరయ్యారు.

## మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

**15వ విడత సామాజిక తనిఖీ**

**మొత్తం రూ. 2.63 కోట్లు ఖర్చుపై ప్రజావేదిక నిర్వహణ**

**సామాజిక తనిఖీ ప్రజా వేదిక లో మాట్లాడుతున్న జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి**

**ఆలేరు, మే 20( ప్రజాజ్యోతి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ( ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్) కింద 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక మంగళవారం ఆలేరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ( డి ఆర్ డి ఓ ) టి. నాగిరెడ్డి, జిల్లా వాలంటరీ ఆర్గనైజేషన్ ( డి వి ఓ) ఎం. ఉపేందర్ రెడ్డి, ఏపీఎం ఆర్. ఆదిత్య వర్ధన్, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఎంపీఓ అనురాధ దేవి, ఏపీఓ అరుణ కుమారి, టీఏఎస్ రామచంద్రయ్య చారీ, మానస, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సామాజిక తనిఖీలో వేతనాలు కింద రూ. 2,21,78,954, మెటీరియల్ కింద రూ. 41,49,047 రూపాయలు ఖర్చయినట్లు వివరించబడింది. మొత్తంగా రూ. 2,63,28,001 ఖర్చుపై సామాజిక తనిఖీ నిర్వహించబడింది. తనిఖీ సందర్భంగా తగిన సాక్ష్యాల ఆధారంగా పలు విభాగాల్లో రికవరీకి ఆదేశాలు జారీ చేశారు. వాటిలో కింద రూ. 611, కింద రూ. 13,071, కింద రూ. 1,000, కింద రూ. 1,653 ఉండగా, మొత్తం రూ. 16,335 రూపాయలను పదిహేను రోజులలోగా రికవరీ చేయాలని, సామాజిక తనిఖీ కార్యక్రమం పారదర్శకత, సమర్థత ప్రమాణాలపై దృష్టి సారించిందని అధికారులు తెలిపారు.

## కొలనుపాక గ్రామ పంచాయతీ కార్యదర్శికి బీజేపీ సన్మానం

**- భాస్కర్ రెడ్డి ని సన్మానిస్తున్న బిజెపి నాయకులు**



**ఆలేరు, మే 20( ప్రజా జ్యోతి):** కొలనుపాక గ్రామ పంచాయతి నూతన కార్యదర్శిగా నియమితులన భాస్కర్ రెడ్డి ని బీజేపీ పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ఆయన సేవలు మెరుగుగా సాగాలని, పార్టీ తరఫున సహాయ సహకారాలు ఉంటాయని, గ్రామ అభివృద్ధిలో తమ వంతుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు బోగ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు మాసపేట రాజు గౌడ్, బీజేవైఎం మండల నాయకుడు శ్యామల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదు రోడ్డు

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ప్రభుత్వ ఉద్దేశం**

**50 మంది స్వయం సహాయక మహిళలకు 50 లక్షల రూపాయలు ఇచ్చి యూనిట్లు ఏర్పాటు**

**చర్లపల్లి లో సోలార్ విద్యుత్ యూనిట్ల ఏర్పాటు**

**చర్లపల్లి గ్రామాన్ని దత్తత తీసుకొనున్న మంత్రి**

**సోలార్ యూనిట్ల ద్వారా మహిళలు ఇంటి వద్ద నుంచి ఆదాయం సంపాదించవచ్చు: ఎమ్మెల్యే వేముల**

**మహిళలు కాలు బయటపెట్టకుండా ఇంటి నుండి ఆదాయం సంపాదించవచ్చు: కలెక్టరు ఇలా త్రిపాటి**







**కట్టంగూరు మే 20 (ప్రజా జ్యోతి)**మహిళలు తలుచుకుంటే సాధించలేనిది లేదని మహిళలు వంటింటికే పరిమితం కాదని రాష్ట్ర రోడ్డు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం నాడు కట్టంగూరు మండలం ఐటిపాముల గ్రామంలో కోమటిరెడ్డి ప్రతిక్ ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో స్వభాగ్స్ ల్యాబ్స్ ఏర్పాటు చేసిన స్వచ్ఛ శక్తి ఆఫ్ గ్రిడ్ కో ఆపరేటివ్ సోలార్ బ్యాటరీ యూనిట్లను ప్రారంభించి,స్వచ్ఛ శక్తి కేంద్రం మహిళా సంఘాల మధ్య కుదిరిన ఒప్పంద పత్రాలను అందజేయడం జరిగింది అనంతరము. అనంతరం మాట్లాడుతూ సౌర శక్తి వినియోగంతో విద్యుత్ ఉత్పత్తి చేసి ఆదాయం సంపాదించుకునేందుకు దేశంలోనే మొట్టమొదటిసారిగా నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం ఐటిపాములలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో సోలార్ బ్యాటరీ యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగింది. అభివృద్ధి చెందిన అమెరికా జపాన్ లాంటి దేశాలు న్యూక్లియర్ థర్మల్ విద్యుత్తును పక్కన పెట్టి సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తికి వెళుతున్నారని దాన్ని దృష్టిలో ఉంచుకొని మహిళలు ఇంటి వద్ద నుండి ఆదాయం పొందేందుకు సోలార్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు జరిగిందని తెలిపారు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో మహిళాలను లక్ష అధికారులు చేయాలని నల్గొండ శాసనసభ్యులుగా ఉన్నప్పుడు మహిళా స్వయం సహాయక సంఘాలకు 350 కోట్ల రూపాయల బ్యాంకు రుణాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాయంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని, స్వశక్తితో మహిళలు పైకి రావాలని ఉద్దేశంతో ప్రతి ఫౌండేషన్ ద్వారా 50 మంది స్వయం సహాయక మహిళలకు 50 లక్షల రూపాయలు ఇచ్చి యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు త్వరలోనే ఈ 50 మంది మహిళలకు బ్యాంకుల ద్వారా 3 లక్షల రూపాయల చొప్పున బ్యాంకు రుణాలను ఇవ్వనున్నట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాసం కింద నిరుద్యోగ యువతకు ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల చొప్పున జూన్ 2న స్వయం ఉపాధికై ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు రానున్న రెండు నెలలలో ఐటిపాముల మాదిరిగానే నల్గొండ మండలం చర్లపల్లి గ్రామంలో సోలార్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేసి గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ఈ రెండు గ్రామాలను రాష్ట్రంలోనే అద్భుతంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేస్తామని అన్నారు ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా ఐటిపాములకు 100 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ మహిళలు ఇంట్లో కూర్చొని సోలార్ విద్యుత్ యూనిట్ల ద్వారా నెలకు కనీసం రెండు వేల రూపాయల ఆదాయం సంపాదించవచ్చు అన్నారు. ఐటి పాముల గ్రామంలో ప్రభుత్వము కోటి రూపాయలపైనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అంతేకాకుండా అడిగిన వెనివెంటనే జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 100 కోట్ల రూపాయల ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయించారు పైప్ లైన్లు పనులు వేగంగా జరుగుతున్నట్లు ఆయన వెల్లడించారు 70 కోట్ల రూపాయలతో మూసి వరకు కెనాల్ లైనింగ్ పనులు నడుస్తున్నాయని తెలిపారు స్వచ్ఛ శక్తి కేంద్రం గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ యూనిట్లకు కోతుల బెడద లేకుండా సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు గ్రామంలో 50 మంది మహిళలతో పాటు ఇతరులను సోలార్ విద్యుత్ యూనిట్ల ఏర్పాటుపై ప్రోత్సహించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మహిళలు కాలు బయట పెట్టకుండా ఇంటి నుండి ఆదాయాన్ని సంపాదించేలా సోలార్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఐఓటి ద్వారా ఈ బ్యాటరీ చార్జింగ్ విషయాలు తెలుసుకోవచ్చు అని చెప్పారు. ఈ సోలార్ విద్యుత్ బ్యాటరీ జీవితకాలం సుమారు 10 సంవత్సరాలు ఉంటుందని 3000 సైకిల్స్ ఈ బ్యాటరీ పనిచేస్తుందని దశాబ్ద కాలం వరకు బ్యాటరీ మార్చాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ సోలార్ విద్యుత్ బ్యాటరీ యూనిట్ లను జాగ్రత్తగా భద్రపరుచుకునే బాధ్యత మహిళలపై ఉంటుందని ముఖ్యంగా ప్రతికూల వాతావరణంలో జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ బ్యాటరీలను ఇన్స్టిట్యూషనైజేషన్ చేసేందుకు ముందుకు తీసుకెళ్తామన్నారు 100 నుండి 200 మీటర్ల పరిధిలో ఉన్న ఇంటి యజమానులను సైతం ఒకే గొడుగు కిందికి తీసుకొస్తామని 50 మందితో పాటు గ్రామంలో తక్కిన మహిళలను బ్యాటరీ ఏర్పాటులో భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. మాజీ శాసనసభ్యులు నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ సౌరశక్తిని విద్యుత్లోకి మార్చడం ద్వారా ఆదాయం పొందవచ్చని అలాంటి యూనిట్లను జాతీయ రహదారిపై ఇతర గ్రామాలలో ఏర్పాటుచేసి అందరికి ఉపయోగపడేలా చేయాలని రాష్ట్రవ్యాప్తంగా దీని విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛశక్తి కేంద్రం సీఈఓ సుధాకర్, బీసీ ఎం ఎస్ చైర్మన్ బొళ్ళ వెంకట్ రెడ్డి, ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, మండల ప్రత్యేక అధికారి జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, నల్గొండ ఆర్డీవో వై అశోక్ రెడ్డి, తహసిల్దార్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లేపల్లి బంగారం మైసమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు

**- 7,06,392 రూపాయల రాబడి**



**దామరచర్ల, మే 20,( ప్రజాజ్యోతి ):** మండలంలోని కళ్లపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి హుండీ ఆదాయాన్ని మంగళవారం ఆలయ ప్రాంగణంలో లెక్కించారు. దేవదాయశాఖ డివిజన్ పరిశీలకుడు పి. ఏడుకొండలు పర్యవేక్షణలో లెక్కింపు కార్యక్రమం జరిగింది. హుండీల ద్వారా 5,41,646 రూపాయలు, టికెట్ల ద్వారా 1,64,746 రూపాయలు మొత్తంగా 7,06,392 రూపాయల ఆదాయం దేవాలయానికి సమకూరినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ దస్రు నాయక్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మాలోతు జనార్ధన్ నాయక్, పంచాయతీ కార్యదర్శి పి. విజయ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు పాచ్చు నాయక్, భాష నాయక్, మాజీ ఎంపీటీసీ నెహ్రూ నాయక్, పూజారులు ధీరావత్ వెంకటేశ్వర్లు, మాలోతు రామ్మోహన్ నాయక్, లింగా నాయక్, మహంకాళి రాజేష్, సురేష్, నరసింహారెడ్డి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు లో ఘనంగా కామ్రేడ్ జన్నుసార్ 4వ వర్ధంతి సభ

**- పాల్గొన్న ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్**

**- జనార్ధన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్ననాయకులు**



**ఆలేరు, మే 20(ప్రజాజ్యోతి)** ప్రజా యుద్ధ పంథాలో పీడితుల కోసం పోరాడిన ప్రజానాయకుడు, విప్లవ కారుడు కామ్రేడ్ జలగం జనార్ధన్ స్ఫూర్తిగా నిలవాలని, ఆయన్ను ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి అన్నారు. మంగళవారం ఆలేరు సీపీఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) కార్యాలయంలో కామ్రేడ్ జలగం జనార్ధన్ (జున్ను)సార్ 4వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మామిడాల బిక్షపతి, జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్ ముఖ్య అతిథులుగా జలగం జనార్ధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలను విముక్తి వైపు నడిపిన జలగం జనార్ధన్ వంటి నేతలు దేశ విప్లవ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారని కొనియాడారు. కాశ్మీర్ ఫెహల్గామ్ ఘటన అనంతర పరిణామాలను దేశ ప్రజలకు సక్రమంగా వివరణ ఇవ్వడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. శాంతి ప్రక్రియకు ప్రాధాన్యం ఇవ్వకుండా మావోయిస్టులతో చర్చలకు సుముఖత చూపని కేంద్ర ప్రభుత్వం, బహుళ దళిత, ఆదివాసీ సామూహికాలను అణిచివేతకు గురిచేస్తోందని ఆరోపించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముందు సాగిలపడినట్టుగా మోడీ సర్కారు వ్యవహరించిందని విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, నాయకులు మామిడాల సోమయ్య, ఆర్. సీత, కల్లెపు అడివయ్య, పద్మ సుదర్శన్, సాదుల శ్రీకాంత్, మాలోత్ మోతీలాల్, వగ్గు మల్లయ్య, గడ్డం మంకయ్య, చిరబోయిన కొమురయ్య, నమిలే స్వామి, తలారి వెంకటేష్, చింతకింది సత్యనారాయణ, కుర్రి సత్యనారాయణ, మామిడాల సావిత్రి, తమ్మడి రమేష్, యెలగందుల సిద్దులు, ఆర్. ఉదయ్, వంగాల నర్సింహారెడ్డి, ఇక్కిరి బీరయ్య, పంజాల మురళి తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన హెడ్ కానిస్టేబుల్ కందికొండకు పరామర్శ



**కోదాడ టౌన్, మే 20 (ప్రజా జ్యోతి):** అనంతగిరి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న కందికొండ శ్రీనివాస్ విధి నిర్వహణకు వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. కాగా కోదాడ పట్టణంలో తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న శ్రీనివాసులు కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి సూర్యాపేట జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బెల్లంకొండ రామచందర్ లు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైటర్లు కుమార్, బ్రహ్మం ,శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్ ప్రవీణ్, కోటి ఉన్నారు.

# ప్రాథమిక హక్కుల పరిరక్షణకు కార్మికుల ఐక్యత అవసరం

**- సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ పిలుపు**

**- ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తున్న కార్మికులు**



**ఆలేరు, మే 20( ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడుకోవడం నేటి కార్మిక వర్గం ముందున్న అత్యవసర కర్తవ్యం అని సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ పేర్కొన్నారు. మంగళవారం ఆలేరు పట్టణంలోని హమాలీ కార్మికుల అడ్డ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడాన్ని ఆయన తీవ్రంగా విరుచుకుపడ్డారు. పన్నెండు గంటల శ్రమను చట్టబద్ధం చేయాలని చూస్తుండడం, కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్లను కఠినతరం చేయడం వంటివి కార్మిక హక్కులను కాలరాసే చర్యలేనని తెలిపారు. జూన్ 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా హమాలీ కార్మికులు ప్లే కార్డులతో నిరసన తెలిపారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దు చేసి మనువాద రాజ్యాన్ని ఆమోదించేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. మతాలు, కులాల పేరిట ప్రజలను విడదీసి, దేవుని పేరుతో ప్రజల జీవనాన్ని మోసం చేస్తోంది అని విమర్శించారు. వేల కోట్ల రూపాయలతో దేవాలయాలు నిర్మించే శ్రద్ధ ఉన్న మోడీ ప్రభుత్వం, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల సంగతేమిటి? యువత నిరుద్యోగంగా ఉండగా, మహిళలకు రక్షణ ఎక్కడ? అని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని రంగాల కార్మికులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, తమ హక్కులను రక్షించుకోవడంలో నిర్లక్ష్యం వహించకూడదని రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగిరేకుల సత్యనారాయణ, గోపాల జగన్, బండ సిద్ధులు, జన్య సిద్ధులు, చిన్ని ప్రభాకర్, చిన్ని సుధాకర్, కొన్ని నరసింహ, పోతార ప్రభాకర్, చందు, గుమ్మడి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలి..!


**- జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ కె.నరసింహ**



**మిర్యాలగూడ, మే 20,( ప్రజాజ్యోతి ):** వృత్తి లో నైపుణ్యాలు మెరుగుప రుచుకునేందుకు వేసవి సెలవుల్లో ఐదు రోజులపాటు ఉపాధ్యాయులకు వృత్తిఅంతర శిక్షణ ఏర్పాటు చేశామని జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ కె.నరసింహ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని పరిశీలించారు. పాఠశాల పునః ప్రారంభం నాటికి ఉపాధ్యాయులు ఆధునిక బోధన పద్ధతులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండే విధంగా శిక్షణ దోహదపడుతుందన్నారు. పాఠ్య పుస్తకాలతోపాటు డిజిటల్ బోధన కృత్రిమ మేధా ఉపయోగాలపై కూడా శిక్షణ అందించనున్నామని ఉపాధ్యాయులందరూ సక్రమంగా హాజరై శిక్షణనువినియోగించుకొని పనితీరంమెరుగుపరుచుకోవాలని కోరారు. వారి వెంట మండల విద్యాధికారులు ఎం బాలాజీ నాయక్, ఆర్ వరలక్ష్మి, రిసోర్స్ పర్సన్స్ గోవర్ధన్ రెడ్డి, భాస్కర్, చంద్రశేఖర్ ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులలో పిల్లల సంఖ్య పెంచడంపై ఉపాధ్యాయుల దృష్టి సాధించాలి

**- కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్**




**కోదాడ టౌన్, మే 20 ( ప్రజా జ్యోతి):** ప్రభుత్వ బడులలో పిల్లల సంఖ్య పెంచడంపై ఉపాధ్యాయుల దృష్టి సాధించాలని మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణం లోని పిఎంశ్రీ జడ్పీ బాయ్స్ హై స్కూల్ నందు కోదాడ మండలస్థాయి ఐదు రోజుల ఉపాధ్యాయుల వృత్త్యంతర శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మే 20 నుండి 24 వరకు ఐదు రోజులు శిక్షణా కార్యక్రమంలో సమయపాలన పాటించాలని, శిక్షణ అంశాలను అవగాహన చేసుకుని ఉపాధ్యాయులు పాఠశాలబోధనలో అమలు చేసి విద్యాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. 2025 – 26 విద్యా సంవత్సరంలో ప్రతి పాఠశాల యందు పిల్లల సంఖ్య పెంచదానికి ప్రతి ఉపాధ్యాయుడు బడిబాట కార్యక్రమం ద్వారా పాఠశాలలో ఉన్న ప్రత్యేకతలు వసతులను తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లి ఇంటింటికి తిరిగి పిల్లల నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. ఆధునిక టెక్నాలజీ కంప్యూటర్ పరికరాలను బోధనోపకరణాలుగా ఉపయోగించుకొని నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ప్రతి సబ్జెక్టు యందు చదవడం, రాయడం అర్థమెటిక్ చతుర్విధ ప్రక్రియలను సాధించడం, ప్రతి ఉపాధ్యాయుడు ప్రతిరోజు ఒక గంట ప్రత్యేక శ్రద్ధతో పాఠశాల ప్రారంభం నుండి 60 రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలన్నారు. విద్యార్థులు అభ్యసనా సామర్థ్యాలను సాధించడానికి సరైన వాతావరణాన్ని పాఠశాల తరగతి గదిలో కల్పించడంలో ఉపాధ్యాయుడు శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలు భోధనా నైపుణ్యాలతో పాఠ్యప్రణాళిక తయారు చేయడం చేసుకోవాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల సామర్థ్యాల సాధనలో ప్రత్యేక దృష్టి పెట్టాలని, శిక్షణ ద్వారా అవగాహన చేసుకున్నా అంశాలను పాఠశాలలో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్‌ఎం మార్కండేయ, రిసోర్స్ పర్సన్ గా రవిచందర్, పద్మ, స్రవంతి, అంకులయ్య, రామా నాయక్, వేణుబాబు, సుమయ్య పర్వీన్, అజీముద్దీన్, శ్రీనివాస్, సీఆర్పీలు సుజాత, సురేషు, సీతారాం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరు మండల్ తహసిల్దారుగా ఆంజనేయులు

**అంజిరెడ్డి నుండి పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న ఆంజనేయులు**



**ఆలేరు, మే 20 (ప్రజా జ్యోతి)** ఆలేరు మండల తహసీల్దార్ గా వి ఆంజనేయులు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు విధులు నిర్వహించిన తహసిల్దార్ అంజిరెడ్డి భువనగిరికి బదిలీ కాగా, రామన్నపేట తహసీల్దారుగా పనిచేస్తూ ఆలేరుకు బదిలీ అయినా ఆంజనేయులు మంగళవారం అంజిరెడ్డి నుండి చార్జి తీసుకున్నారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ సిబ్బంది ఇరువురికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలను, విధులను నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. విధులు నిర్వహించే విషయంలో చేయరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పూర్ణచందర్, సీనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ స్వామి, సురేష్, రికార్డ్ గదుల పర్యవేక్షణ అధికారి, నాయబ్ తహసిల్దార్ అశోక్, సతీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ భద్రయ్య, రికార్డు అసిస్టెంట్, భవాని, నిరోషా, జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్ మహమ్మద్, శ్రీకాంత్, మల్లేష్, బాలయ్య సర్వేయర్ రోజా కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ ఉపేందర్, నందు, ధరణి, కిష్టయ్య, కొత్త శ్రీనివాస్, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

## కనకదుర్గమాత వార్షికోత్సవ సందర్భంగా గౌడ సంఘ నాయకులకు ఆహ్వాన పత్రిక అందజేత

**ఘనగాని శంకర్ గౌడ్ కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న కొలుపుల హరినాథ్**



**ఆలేరు, మే 20(ప్రజా జ్యోతి):** ఆలేరు పట్టణంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవాలయం పదవ వార్షికోత్సవం సందర్భంగా ఆలేరు పట్టణంలోని పలువురికి ఆహ్వాన పత్రికలును దేవాలయం కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్ అందజేశారు. మంగళవారం ఆలేరు పట్టణంలోని గౌడ సంఘం అధ్యక్షుడుకి ఆహ్వాన పత్రికను అందజేసిన కొలుపుల హరినాథ్ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ఆర్థిక సహాయాన్ని అందజేయాలని విజ్ఞప్తి చేశారు. దేవాలయంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న సాంస్కృతిక, పూజా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ఆర్థికంగా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు కొలుపుల హరినాథ్, బేతి రాములు, మంగ నరసింహులు, జూకంటి ఉప్పలయ్య, తునికి దశరథ ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆలేరు గౌడ సంఘ అధ్యక్షులు ఘనగాని శంకర్ గౌడ్, సంఘ డైరెక్టర్లకు అందజేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఆలయ కమిటీ సభ్యులు వార్షికోత్సవాలకు ఆర్థిక సహాయాన్ని కోరారు.

## స్వాధీనం చేసుకున్న వాహనాలకు ఈనెల 22 న వేలం



**తుంగతుర్తి, మే 20, (ప్రజా జ్యోతి):** తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఎక్సైజ్ క్రైమ్ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాలకు ఈనెల 22న తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో వేలంపాట నిర్వహించ నున్నట్లు ఎక్సైజ్ సీఐ రజిత తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వేలం పాటలో పాల్గొని ఆసక్తిదా రులు ధరావత్ సొమ్ము చెల్లించి వేలంపాటలో పాల్గొనాలన్నారు. ఈ వేలం పాటలో హీరో హెూండా టీవీఎస్,బజాజ్ కంపెనీలకు సంబంధించి 20 కి పైగా వివిధ ద్విచక్ర వాహనాలకు వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనే ఆసక్తిదారులు సకాలంలో హాజరై వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

## నర్సరీ ముక్కలను పరిశీలించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి





**చండూరు మే 20 (ప్రజా జ్యోతి)** ఈరోజు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి కస్తాల గ్రామపంచాయతీ నందు నర్సరీ పనులను పరిశీలించి పంచాయతీ సెక్రటరీలను ఉపాధి సిబ్బందికి సీజన్ సంబంధించి ప్లాంటేషన్ చేయడానికి దిశా నిర్ధాష్టం చేయడం జరిగింది ప్రతి గ్రామానికి 6000 మొక్కలు నాటవలసిందిగా ఆదేశించడం జరిగినది వెంటనే ప్లాంటేషన్ సంబంధించి పనులు గుర్తించి ఎస్టిమేషన్ తయారుచేసి గుంతలు తీయించుటకు ఆదేశించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్లు పంచాయతీ సెక్రటరీలు ఫీల్డ్ అసిస్టెంట్లు. గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలు

## రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలి

## మున్సిపల్ కమిషనర్ రమాదేవి



**కోదాడ టౌన్ ,మే 20 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో ఈనెల 3,4 తేదీలలో హైదరాబాదులో జరిగిన తెలంగాణ ఏక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందిన 12 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి అత్యుత్తమ ప్రతిభ కనబరచిన సందర్భంగా ఈరోజు సూర్యాపేట జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోచ్ పాలడుగు ఖ్యాతితో కలిసి క్రీడాకారులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఈ నెలలో బీహార్ రాష్ట్రం రాజ్ గిరిలో జరిగిన ఖేలో ఇండియా యూత్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుంచి టెక్నికల్ అఫీషియల్ గా ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ కోచ్ పాలడుగు ఖ్యాతిని ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అపాయింట్ చేసిన సందర్భంగా వారిని ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు ఎస్ ఆర్ కె మూర్తి, మేకల వెంకట్రావు, మల్లికార్జున్ రెడ్డి, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ ఓరుగంటి కిట్టు, కోచ్ లు పాలడుగు ఖ్యాతి, శివా తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్రప్రభుత్వం ఉపసంహరించుకోవాలి: జిట్టా నగేష్



**చిట్యాల మే 20(ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకొని,4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో మంగళవారం నాడు సిఐటీయూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను నిరశిస్తూ నల్ల బ్యాడ్జీలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ మే 20 వ తేదీ న జరుప తలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను ఇండియా, పాకిస్తాన్ ల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న సందర్భంగా సమ్మె వాయిదా వేసినట్లు చెప్పారు. బడా పెట్టుబడిదారులకు, కార్పొరేట్ లో ప్రయోజనాల కోసమే 4 లేబర్ కోడ్ లను అమలు చేయాలని యోచనలు విరమించుకోవాలని కోరారు. ముందుగా నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జడల నర్సింహా, బాకీ అండాలు, రుద్రవరం నర్సింహా,దుర్గేష్,పాల వరమ్మ, రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏళ్ల మారయ్య, తిరుపతి, కల్లూరి నారాయణ రెడ్డి,ఐడియల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగయ్య, శ్రీనివాసరెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు బొడ్డు బాబురావు,ఐతరాజు యాదయ్య, కల్లూరి కుమారస్వామి,జిట్ట స్వామి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిరుమర్తి అవాస్తవాలు మాట్లాడడం మానుకోవాలి: పిఎసిఎస్ చైర్మన్ రఘుమా రెడ్డి



**చిట్యాల మే 20(ప్రజా జ్యోతి)** వడ్ల కొనుగోలుపై మాజీ ఎమ్మెల్యే చేసిన వాక్యాలు పూర్తి అవాస్తవం అని పిఎసిఎస్ చైర్మన్ రఘుమా రెడ్డి అన్నారు. మంగళవారం నాడు వెలిమినేడు పిఎస్ఈఎస్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 80% వడ్లు కొనుగోలు జరిగి రైతులకు అకౌంట్లో డబ్బులు పడ్డాయని కొన్ని సెంటర్లలో వడ్లను మూడు నాలుగు రోజుల్లో కొనుగోలు పూర్తి చేస్తామని అన్నారు. ఎక్కడో ఒకచోట మిల్లర్లు రిజెక్ట్ చేసిన మిల్లర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించడం జరుగుతుంది. స్థానిక శాసనసభ్యులు వీరేశం చొరవతో రైతులకు ఎలాంటి ఇబ్బందు లేకుండా వడ్లు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి వాస్తవాలు తెలుసుకోకుండా ఒక వార్డు మెంబర్ లాగా మాట్లాడడం తగదు అని హితవూ పలికారు మీ పాలన నచ్చకనే ఎన్నికలలో నకరేకల్ నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. అవగాహన లేకుండా మాట్లాడితే రాబోయే ఎన్నికలలో ఏ పార్టీ కూడా బీఫామ్ ఇవ్వదు అని ఇండిపెండెంట్ గా పోటీ చేసిన డిపాజిట్ రాదని అన్నారు వాస్తవాలు తెలుసుకొని ప్రతిపక్ష నాయకుని హెూదాలో ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి,జిల్లా నాయకులు కొంపెల్లి వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు సామిడి మోహన్ రెడ్డి,నారగోని దుర్గయ్య,వెలిమినేడు,పిట్టంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి,నాయకులు మేడి క్రిష్ణ,అందె రాములు,టేకుల అంజిరెడ్డి,అంతటి నర్సింహ్మా,చిర్రగోని శ్రీశైలం,ఏనుగు పద్మారెడ్డి,కాటం సత్తయ్య, దేశబోయిన మల్లేష్,గోలి గణేష్,మామిడి శ్రీ రాములు,అంతటి రాజు,గోలి మహేష్,అందె చందు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

### - సిఐటియు

**భూదాన్ పోచంపల్లి, మే 20 (ప్రజాజ్యోతి)** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని సిఐటియు మండల పట్టణ కన్వీనర్లు మంచాల మధు వడ్డేపల్లి యాదగిరి అన్నారు. మంగళవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో పోచంపల్లి పట్టణ కేంద్రంలో చౌటుప్పల్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను సవరిస్తూ లేబర్ కోడలను తీసుకువచ్చి కార్మికులకు నష్టం కలిగించే విధంగా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ సిఐటియు నాయకులు కొమ్ము బాబు లక్ష్మయ్య రాంరెడ్డి శారద హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# టీపీసీసీలో మునుగోడు నుంచి.. ఎంతమందికి అవకాశం..!?

**రాష్ట్ర కాంగ్రెస్ ను ప్రక్షాళన చేస్తున్న ఇన్చార్జి మీనాక్షి నటరాజన్**

**పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులంటున్న మీనాక్షి నటరాజన్**

**రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టుల్లో మునుగోడు నేపలకు అవకాశం ఉందా..!**

**టిపిసిసి, నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్న నేతలు**

**పార్టీ ప్రక్షాళన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు.!**













**సంస్థాన్ నారాయణపురం, మే 19, (ప్రజాజ్యోతి) :** త్వరలో ఏర్పడబోయే తెలంగాణ పిసిసి కార్యవర్గంలో మునుగోడు నియోజకవర్గంలోని నేతలకు ఎంతమందికి అవకాశం లభిస్తుందోనని పలువురు నాయకులు ఆశగా ఎదురుచూస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జిగా మీనాక్షి నటరాజన్ రాకతో ప్రస్తుతం ఉన్న అన్ని స్థాయిల కాంగ్రెస్ కమిటీలను రద్దు చేసి పార్టీని ప్రక్షాళన దిశగా నడిపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు వస్తాయని పైరవీలు పనికిరావని మీనాక్షి నటరాజన్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. అందుకు తగినట్లుగా ఆమె తమ కార్యాచరణను అమలు చేస్తున్నారు. గతంలో ఉన్న గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కార్యవర్గాలన్నింటినీ రద్దు చేశారు. నూతనంగా రాష్ట్ర టిపీసీసీ అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ ను నియమించిన మీనాక్షి నటరాజన్ పార్టీ ప్రక్షాళన పై తన మార్కును స్పష్టంగా చెప్పారు. రాష్ట్ర కార్యవర్గంలో 30 మందిని ఉపాధ్యక్షులుగా, 70 మందిని ప్రధాన కార్యదర్శిలుగా, మరో 60 మందిని కార్యదర్శిలుగా నియమించనున్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. పూర్తిస్థాయిలో జిల్లా, రాష్ట్ర కమిటీలను నియమించడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలుస్తుంది. గ్రామం నుంచి రాష్ట్రం వరకు అన్ని స్థాయిలలో పార్టీ కమిటీలను నియమించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని మీనాక్షి నటరాజన్ పార్టీ నాయకులకు వివరించినట్లుగా తెలుస్తుంది. గత సాధారణ ఎన్నికల్లో ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులుగా పనిచేసిన పలువురికి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవులు వరించాయి. దీనితో ఆ పదవుల కోసం ప్రతి నియోజకవర్గం నుంచి పలువురు నేతలు పైరవీలు చేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. టిపిసిసి ఉపాధ్యక్షునిగా పనిచేసిన తుంగతుర్తి నియోజకవర్గానికి చామల కిరణ్ కుమార్ రెడ్డికి యాదాద్రి భువనగిరి ఎంపీగా అవకాశం లభించింది. జిల్లా నుంచి ఇప్పటివరకు ఆలేరు నియోజకవర్గం నుంచి జనగామ ఉపేందర్ రెడ్డి, భువనగిరి నుంచి ప్రమోద్ కుమార్, మునుగోడు నుంచి చలమల్ల కృష్ణారెడ్డి, పున్న కైలాస్ నేతలకు గతంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవులు ఉండేవి. ప్రస్తుతం నూతనంగా ఏర్పడబోయే రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గంలో మళ్లీ వీరంతా ప్రధాన కార్యదర్శులుగా అవకాశం ఇవ్వాలని కోరుతునట్లుగా తెలుస్తుంది.

**మునుగోడు నియోజకవర్గం నుంచి ...**

మునుగోడు నియోజకవర్గం నుంచి ఇప్పటివరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలుగా పనిచేసిన చలమల్ల కృష్ణారెడ్డి, పున్న కైలాస్ నేతలతో పాటు చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ గా, రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ గా పనిచేసిన వెన్ రెడ్డి రాజు, తెలుగుదేశం పార్టీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో పాటు వివిధ హోదాలలో పనిచేసి సాధారణ ఎన్నికల కు ముందు కాంగ్రెస్ లో చేరిన జక్కలి ఐలయ్య యాదవ్, ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ గా పనిచేస్తున్న కుంభం శ్రీనివాస్ రెడ్డి, మునుగోడు జడ్పిటిసి గా పనిచేసిన నారబోయిన రవి ముదిరాజ్ ప్రధాన కార్యదర్శులు ఇతర పదవుల కోసం ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తుంది. సంస్థాన్ నారాయణపురం మండల ఎంపీపీగా, జెడ్ పి టి సి గా పనిచేసిన గిరిజన మహిళ నేత వాంకుడోత్ బుజ్జి నాయక్ సైతం ఎస్ టి, మహిళా కోట లో పిసిసి కార్యవర్గంలో ఏదైనా పదవి కావాలని ఆశిస్తున్నట్లుగా తెలుస్తోంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన నియోజకవర్గంలో నుంచి టీపీసీసీ, డిసిసి కార్యవర్గాలలో తన అనుచరులను ఎంపిక చేయించే అవకాశాలు ఉన్నట్లు కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు వివరిస్తున్నారు.

**పైరవీలు లేకుండా పార్టీ, నామినేటెడ్ పదవులకు అవకాశం**

పైరవీలకు అవకాశం లేకుండా తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఎంపీలు, ఎమ్మెల్యేలకు సంబంధం లేకుండానే తను నియమించిన అనుచరుల ద్వారా క్రింది స్థాయి నుంచి నాయకుల పనితీరుపై రిపోర్టులను తెప్పించుకొని పిసిసి, డిసిసి కార్యవర్గాలలో చోటు కల్పిస్తారని, రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టులకు కూడా పేర్లను సిఫారసు చేస్తారని మరికొందరు కాంగ్రెస్ కార్యకర్తలు బలంగా విశ్వసిస్తున్నారు. పార్టీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తారని ప్రచారం జరుగుతున్నది. మరి కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గంలో, రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టులలో మునుగోడు నియోజకవర్గం నుంచి ఎంతమందికి అవకాశం లభిస్తుందో వేచి చూడాల్సిందే.

## చౌటుప్పల్ ఎమ్మార్వోగా వీరబాయి బాధ్యతలు స్వీకరణ

**చౌటుప్పల్, మే 20 ( ప్రజా జ్యోతి )** చౌటుప్పల్ ఎమ్మార్వో గా బి. వీరబాయి మంగళవారం బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎమ్మార్వో హరికృష్ణ గుండాల ఎమ్మార్వోగా బదిలయ్యారు. 6 నెంబర్ అంబర్ పేట లో పనిచేసిన బి. వీరబాయి బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రెవిన్యూ సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వీరబాయి కి ఎమ్మార్వో కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.



## ఖరీఫ్ సీజన్లో రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి

**-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గన్నా చంద్రశేఖర్**




**హుజూర్ నగర్, మే 20 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కోరారు. మంగళవారం హుజూర్ నగర్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎరువులు ఇతర అవసరాలు తీర్చాలని కోరారు. రైతులకు ఉపయోగపడే రైతు భరోసానిధులను వెంటనే విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆయన కోరారు. రైతుబంధు నిధులు రైతుల ప్రాథమిక అవసరాలకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. అనేక ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలని గన్నా చంద్రశేఖర్ కోరారు. రైతులకు సరైన గిట్టుబాటు ధర లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుల సంక్షేమ కోసం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లవుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, గాంధీ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోళ్లు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**తుంగతుర్తి లో పలు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్**





**తుంగతుర్తి, మే 20,(ప్రజా జ్యోతి):** ఐకెపి నిర్వాహకులు వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. నిబంధన ప్రకారం రైతుల నుంచి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తామని సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు సన్న రకానికి రూ.500 బోనస్ అందించనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, నీడ, ఓఆర్ ఎస్ సౌకర్యాలు కల్పించాలని, అవసరమైన గోనే సంచులు టార్పాలిన్లు సమకూర్చాలని అన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా కాంటాలు వేసి ధాన్యాన్ని వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, నిర్వాహకులు లారీలు హమాలీల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ దయానందం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఐకెపి నిర్వాహకులు రైతులు తదితరులు ఉన్నారు.

## ఐ ఎఫ్ ఎస్ ఫలితాలలో అదరగొట్టిన మిర్యాలగూడ వాసి 11వ,ర్యాంకు సాధించిన చాడ నిఖిల్ రెడ్డి





**మిర్యాలగూడ, మే 20, ( ప్రజాజ్యోతి ):–** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ఇండియన్ ఫారెస్టు సర్వీస్ (ఐఎఫ్ఎస్) నేడు ప్రకటించిన పరీక్ష ఫలితాల్లో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన చాడ నిఖిల్ రెడ్డి 11వ,ర్యాంకు సాధించారు. మిర్యాలగూడ పట్టణం వాసవీ కాలనీలో నివసించే చాడ శ్రీనివాస్ రెడ్డి, సునందలు తనయుడు నిఖిల్. 9, 10తరగతులు మిర్యాలగూడలో అభ్యసించి 2012లో పదో తరగతిలో ఏపీలోని గూడవల్లి కేకేఆర్ గౌతం స్కూల్లో, 2014లో చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, 2018లో న్యూ డిల్లీ ఐఐటిలో చదివి 91వ,ర్యాంకు సాధించారు. కొన్నాళ్ళు సాఫ్టువేర్ ఉద్యోగం చేసిన అప్పటి నుండి సివిల్స్ సర్వీస్ పరీక్షలకు సిద్ధమయ్యాడు. ఇటీవల యుపిఎస్సీ నిర్వహించిన సివిల్స్ పరీక్షలలో ఇండియన్ ఫారెస్టు సర్వీస్ 11వ ర్యాంకు సాధించాడు. నిఖిల్ తల్లిదండ్రులు ప్రభుత్వఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. తండ్రి శ్రీనివాస్ రెడ్డి వేములపల్లి మండలం శెట్టిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయుడు, అదేవిధంగా తల్లి సునంద మిర్యాలగూడ పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోఉపాధ్యాయులుగా, సోదరి నల్లగొండ ఆర్ అండ్ బి డివిజన్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పని చేస్తున్నారు. ఐఎఫ్ఎస్ లో 11వ, ర్యాంకు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, కాలనీవాసులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అభినందనలు తెలిపారు.

## గ్రంథాలయంపై మూడో అంతస్తు నిర్మిస్తాం...!

### పదవీ విరమణ తరువాత ఉద్యోగులు సేవలు కొనసాగించాలి - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ,మే 20, ( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ లోని గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు తోడ్పాటు అందించడమే కాకుండా,దానిని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తానని, దానిలో భాగంగానే మూడవ అంతస్తు నిర్మాణం త్వరలో చేపడతామన్నారు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ అర్ ). మంగళవారం గ్రంథాలయ ఉద్యోగి లక్ష్మీనరసింహారెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో పనిచేస్తున్న లక్ష్మీ నరసింహ రెడ్డి నిబద్ధతతో పని చేసేవాడని, అనేకమందినిరుద్యోగులకు సలహాలు సూచనతో పాటు వారికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా చక్కటి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. పదవీ విరమణ అనంతరం సైతం అదే స్ఫూర్తితో లక్ష్మీనరసింహారెడ్డి నిరుద్యోగులకు అండగా ఉంటూ వారి భవిష్యత్తుకు చక్కటి మార్గాన్ని చూపాలని, సామాజిక సేవ కొనసాగించాలని కోరారు. పైడిమర్రి నరసింహారావు, డాక్టర్ రాజుల సహకార ముతో గ్రంథాలయంలోని మూడో అంతస్తు నిర్మాణం కోసం త్వరలోనే పనులను ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# భూములను ఎవరికీ అమ్మలేదు..!

### సొసైటీని విచ్ఛిన్నం చేసేందుకే అసత్యపు ఆరోపణలు - ఎఫ్ సి ఐ హమాలీ వర్కర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు బిక్షా నాయక్



**మిర్యాలగూడ, మే 20, ( ప్రజాజ్యోతి ):** ఎఫ్సీఐ హమాలి వర్కర్స్ కో–ఆపరేటివ్ సొసైటీని విచ్ఛిన్నం చేసేందుకు డిపిఎస్ కార్మికులు కావాలని సొసైటీ పై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని సొసైటీ (సిఐటియు) అధ్యక్షుడు డి. బిక్ష నాయక్ అన్నారు. మంగళవారం స్థానికంగా కో–ఆపరేటివ్ సొసైటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్సీఐ హమాలి వర్కర్స్ లేబర్ కాంటాక్ట్ సహకార సంఘం పేరున హమాలీ కార్మికుల ఇళ్ల స్థలాల కొరకు గతంలో 16. 20 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. హమాలీలకు ఉపాధి పొందేందుకు గాను గతంలో 6. 32 ఎకరాలలో గోదాం నిర్మాణం కోసం విక్రయించామనితెలిపారు. ఇప్పుడు ఆ గోదాములు ఉండటం వల్ల హమాలీ లకు ఉపాధి దొరుకుతుం దన్నారు. ఆ తర్వాత సొసైటీ సభ్యుల అనుమతి తో 1. 30 ఎకరాల భూమిని తిరుపతమ్మకు విక్రయించ మని అట్టి డబ్బులను సభ్యులందరూపంచుకున్నారని తెలిపారు. ప్రస్తుతం సొసైటీ పరిధిలో 8. 20 ఎకరాల భూమి ఉన్నదని ఆట్టి భూమిని ఎవరు కూడా ఎవరికి అమ్మలేదని తెలిపారు. సొసైటీకి సంబంధంలేని డిపిఎస్ కార్మికులు చిన్న పాండు, తులసి రామ్,డి శంకర్, లక్ష్మణ్, చిన్న, ఎం. శంకర్ లు కావాలని సొసైటీని విచ్ఛిన్నం చేసేందుకు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. వారు చేస్తున్న ఆరోపణలో వాస్తవం లేదన్నారు. సంఘం సభ్యులను పలుమార్లు బెదిరించి, బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిపిఎస్ కార్మికుడిగా ఉంటూ అక్కడ విధులు నిర్వర్తించ కుండా మిర్యాలగూడలో తిరుగుతూ సొసైటీ సభ్యులలో ఐక్యత లేకుండా చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు, ఎఫ్సీఐ ఉన్నతాధికా రులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సొసైటీ సభ్యులు మాలోతు లాలు, చిన్న రవి, దీప్లా, బిల్లు, చందర్, విజయ్, చత్రు, బాలోజీ, శంకర్, రామారావు, చిన్న, చిన్న బాల, సిహెచ్ కృష్ణ, మౌలా, తదితరులు ఉన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలకు విశ్వసనీయత పోయింది
- ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం
- అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు



**హాలియా,మే20(ప్రజా జ్యోతి) :** ఎన్నికల సమయంలో ప్రజలకు అడ్డగోలు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆరోపించారు. మంగళవారం హాలియాలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కి అందాల పోటీ నిర్వహణ మీద ఉన్న శ్రద్ధ ఆరుగాలం శ్రమించి పండించిన పంట కొనుగోలు కేంద్రాలలో అమ్ముడు పోక రైతులు పడుతున్న ఇబ్బందులపై లేదని ఎద్దేవా చేశారు. ప్రపంచ సుందరిమణులకు చూపిస్తున్న పర్యాటక కేంద్రాల అభివృద్ధి అంతా కెసిఆర్ హయాంలోనే జరిగిందే అని తెలిపారు. ఏడాదిన్నర రేవంత్ రెడ్డి పరిపాలనలో నాగార్జునసాగర్ నియోజకవర్గానికి కాని పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడ మౌలిక సదుపాయాలు కల్పించిన దాఖలాలు లేవని ఆరోపించారు. అందాల పోటీల నిర్వహణకు ప్రభుత్వం వద్ద రూ. 200 కోట్ల రూపాయలు ఉంటాయి కానీ రైతుబంధు,రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండవా అని రాష్ట్ర ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. డిసెంబర్ వరకు నిండు కుండలా ఉన్న నాగార్జునసాగర్ జలాశయం మూడు నెలల్లోనే జలాశయం నీరంతా ఆంధ్ర రాష్ట్రం అక్రమంగా తరలించుకుపోయి జలాశయం ఖాళీ అయిన ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు ప్రవర్తిస్తుందని ఆరోపించారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే చేసే పనులు చేస్తూ గురిగింజ నీతులు ఒలగా బోస్తున్నాడని అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన పేద ప్రజలను పక్కన పెట్టి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు,ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అనుచరులు ఆంధ్ర నుంచి ధాన్యం తీసుకొచ్చి హాలియా ఐకెపి కేంద్రాల్లో విక్రయిస్తూ ప్రభుత్వ ఖజానా కోట్లాది రూపాయలు బోనస్ దండుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ధాన్యం అక్రమ రవాణాకు పాల్పడిన దోషులను గుర్తించి వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలకు విశ్వసనీయత కోల్పోయిందని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య,నాగులవంచ తిరుపతిరావు,పట్టణ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ కామల్ల జానయ్య, పామోజు వెంకటాచారి, గుండెబోయిన వెంకటేశ్వర్లు,పొదిల శ్రీనివాస్,సురభి రాంబాబు, పెదమాము యాదయ్య,రాయన బోయిన రామలింగయ్య,మాజీ సర్పంచులు రాములు,శంకర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ డాక్టర్లు.. ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### తాటికొండ సీతయ్య మాజీ ఎంపీపీ

**తుంగతుర్తి, మే 20, (ప్రజా జ్యోతి):** సూర్యపేట జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా సాగుతున్న నకిలీ వైద్య వ్యాపారం చేస్తున్న నకిలీ డాక్టర్లపై స్కానింగ్ సెంటర్ల పై కఠిన చర్యలు చేపట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ తాడికొండ సీతయ్య అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...రోగుల ప్రాణాలతో చెలగాట మాడుతూ పేద ప్రజలను నిలువు దోపిడీ చేస్తూ రోజుకో ప్రాణాన్ని బలిగొంటున్నారని అన్నారు. నకిలీ డాక్టర్లకు అనుమతులు ఏ విధంగా ఇచ్చారని వాటిపై దర్యాప్తు చేసి అందుకు బాధ్యులైన వారిని శిక్షించాలన్నారు. ఇంత జరుగుతున్న వైద్యాధికారుల పై చెర్యలు తీసుకోక పోవడం పై అనుమానాలు ఏర్పడుతున్నాయని అన్నారు. గత నెల రోజులుగా ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీలు నకిలీ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని మొత్తుకుంటున్నా నిమ్మకు నిరేతినట్టు గా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజల ధన, ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ డాక్టర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలి అని అన్నారు. నకిలీ స్కానింగ్ సెంటర్లు నకిలీ ఆసుపత్రులను వెంటనే సీజ్ చేసి పేదల ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపగాని శ్రీనివాస్,గునిగంటి యాదగిరి,గోపగాని వెంకన్న పాల్గొన్నారు.



# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**- కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలకు విశ్వసనీయత పోయింది**

**- ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం**

**- అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు**

**మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్**



**హాలియా,మే20(ప్రజా జ్యోతి)** :ఎన్నికల సమయంలో ప్రజలకు అడ్డగోలు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆరోపించారు. మంగళవారం హాలియాలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కి అందాల పోటీ నిర్వహణ మీద ఉన్న శ్రద్ధ ఆరుగాలం శ్రమించి పండించిన పంట కొనుగోలు కేంద్రాలలో అమ్ముడు పోక రైతులు పడుతున్న ఇబ్బందులపై లేదని ఎద్దేవా చేశారు.ప్రపంచ సుందరిమణులకు చూపిస్తున్న పర్యాటక కేంద్రాల అభివృద్ధి అంతా కెసిఆర్ హయాంలోనే జరిగిందే అని తెలిపారు.ఏడాదిన్నర రేవంత్ రెడ్డి పరిపాలనలో నాగార్జునసాగర్ నియోజకవర్గానికి కాని పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడ మౌలిక సదుపాయాలు కల్పించిన దాఖలాలు లేవని ఆరోపించారు. అందాల పోటీల నిర్వహణకు ప్రభుత్వం వద్ద రూ. 200 కోట్ల రూపాయలు ఉంటాయి కానీ రైతుబంధు,రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండవా అని రాష్ట్ర ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు.డిసెంబర్ వరకు నిండు కుండలా ఉన్న నాగార్జునసాగర్ జలాశయం మూడు నెలల్లోనే జలాశయం నీరంతా ఆంధ్ర రాష్ట్రం అక్రమంగా తరలించుకుపోయి జలాశయం ఖాళీ అయిన ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు ప్రవర్తిస్తుందని ఆరోపించారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే చేసే పనులు చేస్తూ గురిగింజ నీతులు ఒలగా బోస్తున్నాడని అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన పేద ప్రజలను పక్కన పెట్టి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు,ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అనుచరులు ఆంధ్ర నుంచి ధాన్యం తీసుకొచ్చి హాలియా ఐకెపి కేంద్రాల్లో విక్రయిస్తూ ప్రభుత్వ ఖజానా కోట్లాది రూపాయలు బోనస్ దండుకుంటున్నారని అన్నారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ధాన్యం అక్రమ రవాణాకు పాల్పడిన దోషులను గుర్తించి వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలకు విశ్వసనీయత కోల్పోయిందని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య,నాగులవంచ తిరుపతిరావు,పట్టణ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ కామల్ల జానయ్య, పామోజు వెంకటాచారి, గుండెబోయిన వెంకటేశ్వర్లు,పొదిల శ్రీనివాస్,సురభి రాంబాబు, పెదమాము యాదయ్య,రాయన బోయిన రామలింగయ్య,మాజీ సర్పంచులు రాములు,శంకర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహాశీల్దార్ గా దశరథ నాయక్



**వలిగొండ మే20(ప్రజాజ్యోతి న్యూస్)** మండలకేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయానికి నూతన తహాశీల్దార్ గా దశరథ నాయక్ మంగళవారం పదవీబాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ బదిలీలలో భాగంగా చండూర్ మండలం నుండి బదిలీ అయి వలిగొండలో వచ్చానని, ఇక్కడ రైతుల భూసమస్యలు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని, ఎవరైన సమస్యలపై మధ్యవర్తులతో కాకుండా నేరుగా తహాశీల్దార్ ను కలువ వచ్చు అని ఆయన అన్నారు.

# ఐదు రోజుల మండల స్థాయి శిక్షణ కార్యక్రమం



**చండూర్ మే 20 (ప్రజాజ్యోతి):** నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో చండూరు మండల విద్యాధికారి వి.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు 64 మంది శిక్షణకు హాజరు అయ్యారు. ఈ శిక్షణ అనేది విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దడానికి చాలా అవసరమని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సూచనలు చేయడం జరిగింది.

# లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు కార్మిక వర్గ పోరాటాలు ఆగవు

**- జులై 9న దేశవ్యాప్త సమ్మెకు సిద్ధం అవుదాం**



**చండూరు మే 20 (ప్రజా జ్యోతి):** కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ను రద్దు చేసేవరకు మోడీ ప్రభుత్వం పై కార్మికవర్గం సమరశీల పోరాటాలు చేస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మంగళవారం చండూర్ మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. వారి లాభాల కోసమే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తుందన్నారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను 4 లేబర్ కోడ్స్ మార్పు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసలుగా మారతారని అన్నారు.ఈ కోడ్స్ వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కు,సంఘం పెట్టుకునే హక్కు, జీతభత్యాల కోసం భేరసారాల హక్కుకోల్పోతారన్నారు. పనిగంటలు విపరీతంగా పెరుగుతాయన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆశ వివోఏ మధ్యాహ్న భోజనం అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని అసంఘటితరంగా కార్మికులకు కార్మికులకు సంక్షేమ బోర్డు లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు ఆపకపోతే జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె మోడీ ప్రభుత్వానికి ఒక గుణపాఠం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ, సిఐటియు సీనియర్ నాయకులు మొగుదాల వెంకటేశం, చిట్టి మల్ల లింగయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కత్తుల లింగస్వామి, ఉపాధ్యక్షులు నల్లగంటి లింగస్వామి, బిపంగి నాగరాజు, చిన్న రాజు, ముత్తమ్మ, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు, సాయం కృష్ణయ్య, కెవిపిఎస్ మండల నాయకులు నారాపాక శంకరయ్య, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు అంజి, శ్రీను, అంజయ్య, శేఖర్, వెంకన్న, కుమార్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు నాంపల్లి శంకర్, లక్ష్మయ్య, లక్ష్మమ్మతదితరులు పాల్గొన్నారు.

# జూన్ 14వ తేదీన జరిగే సబ్ నేషనల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి: సీనియర్ సివిల్ జడ్జ్ మాధవిలత



**భువనగిరి,మే 20 (ప్రజాజ్యోతి)** జూన్,14వ తేదీన సబ్ నేషనల్ లోక్ అదాలత్.నిర్వహించబడుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జ్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వి.మాధవి లత తెలిపారు.తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల ప్రదాత, హైదరాబాద్ నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, న్యూఢిల్లీ, తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హైదరాబాద్, ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి/చైర్మన్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, యాదాద్రి-భువనగిరి మార్గదర్శ కాలకు అనుగు ణంగా,ఈ అథారిటీ అన్ని సివిల్,క్రిమినల్ కాంపౌం డబుల్,ప్రీ-లిటిగేషన్ విషయాల,పరిష్కారం కోసం ప్రీ-సిట్టింగ్‌లను నిర్వహి స్తోందని తేదీ 14.06. 2025న జరగనున్న,జాతీయ లోక్ అదాలత్ దృష్ట్యా యాదాద్రి-భువనగిరి జిల్లాలోని ప్రతి కోర్టులో లోక్ అదాలత్ బెంచ్ లను ఏర్పాటు చేస్తోందని,లోక్ అదాలత్ బెంచ్ లను ఉపయో గించుకోవడానికి వారి విషయా లను పరిష్కరించడానికి శాంతి యుతంగా స్నేహ పూర్వకంగా జీవించ డానికి పట్టణ, గ్రామీణ,ప్రతి మారు మూల గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాల న్నారు.ఈ అథారిటీ వీడియో ఆడియో క్లిప్‌ల ద్వారా, 14.06 2025,వరకు జిల్లాలోని అన్ని పంచా యతీ కార్యదర్శులకు అవసర మైన సూచనలను జారీ చేయడం ద్వారా,ప్రతి గ్రామ పంచాయతీ కార్యాల యంలో ఉన్న పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా ఆడియో,క్లిప్ ప్లే చేయడానికి వాట్సాప్ నంబర్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు. అన్ని గ్రామ పంచా యతీలలో అందు బాటులో ఉన్న ప్రజా చిరు నామా, వ్యవస్థ ద్వారా గ్రామస్తు లందరినీ సమీకరిం చడానికి జాతీయ లోక్ అదాలత్ యొక్క ఆడియో క్లిప్‌ను, 14.06.2025 వరకు ప్లే చేయడానికి వెంటనే చర్య తీసుకోవాలన్నారు.

# రైతులు అధైర్యపడొద్దు చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తాం:కలెక్టర్ హనుమంతరావు



**వలిగొండ మే20(ప్రజాజ్యోతి )** రైతులు ఎవ్వరు అధైర్యపడవద్దని, మీరు కొనుగోలు కేంద్రాలలో నిల్వచేసిన ధాన్యం చివరిగింజ వరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం మండలంలోని నాగారంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన, వెల్వర్తిలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డితో కలిసి సందర్శించించి రైతులతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో నిల్వ చేసిన ధాన్యం చివరిగింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్యపడొద్దని, కష్టపడి పండించిన ధాన్యాన్ని తడిసిపోకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 2.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, రైతుల కాతాలలో 48 గంటలలోపు సొమ్ము 500 కోట్ల రూపాయల డబ్బులు జమచేశామని అన్నారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా కావడంలేదని అధికారులను సిబ్బందిని అదనంగా నియమించారు. హమాలీల కొరత లేకుండా సంఖ్య పెంచుతూ లారీలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశారు. అకాల వర్షాలు ఉన్నాయన్న సూచనలతో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి పూర్తి అయ్యేవరకు 24 గంటలు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులు ఏ మాత్రం ఇబ్బంది పడొద్దని సూచించారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ

**మిర్యాలగూడ,మే 20, (ప్రజాజ్యోతి ):** జూనియర్ ఎన్టీఆర్ 42వ జన్మదినం సందర్భంగా మంగళవారం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం పట్టణ అధ్యక్షుడు ఇండ్ల గణేష్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్టీఆర్ ఎప్పుడు నలుగురికి మంచి చేయాలి, సహాయం చేయాలి అన్నం పెట్టాలని ఎప్పుడు చెప్తుండేవారని ఆయనను ఆదర్శంగా తీసుకొని ఈ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లాకా రాజశేఖర్, మురళి యాదవ్, సురేష్, సమ్మెట ఉపేందర్, శివశంకర్, మహేందర్, బాలాజీ, రాము, ముజీబ్, సతీష్, మాధవ్, నవీన్, సాయి, హేమంత్ పాల్గొన్నారు.



# రైతులకు న్యాయం చేస్తాం - ఆర్డీవో శ్రీనివాసులు



**చింతలపాలెం మే 20 (ప్రజా జ్యోతి) :** రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకం వల్ల నష్టపోతున్న భూ నిర్వాసిత రైతులకు న్యాయమైన నష్టపరిహారం చెల్లిస్తామని హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలోనీ దొండపాడు గ్రామంలో రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకం భూ నిర్వహిత రైతులతో మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎత్తిపోతల పథకం వల్ల రైతులకు లాభం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రామకృష్ణ, ఇరిగేషన్ డిఈ స్వామి, చింతలపాలెం తహశీల్దార్ సురేందర్ రెడ్డి, చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరాల కొండ రెడ్డి, మేళ్లచెరువు మాజీ ఎంపీపీ కొట్టే సైదేశ్వరరావు, గోపిరెడ్డి పుల్లారెడ్డి, పి ఎస్ ఎస్ చైర్మన్ కలగొట్ల కోటిరెడ్డి, మాజీ సర్పంచ్ దేశాల దశరథ రామయ్య,. మల్లెల వెంకటరెడ్డి, పాతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, దొంగల కార్తీక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురంలో వరిధాన్యం కొనుగోలు పూర్తి



**నాంపల్లి,మే,20(ప్రజాజ్యోతి):** మండలంలోని పెద్దాపురంలో ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్ కొనుగోలు కేంద్రంలో యాసంగి ధాన్యం కొనుగోలు పూర్తయినట్లు మండల సమైక్య అధ్యక్షురాలు గాలెంక ఇందిరా పేర్కొన్నారు. గ్రామంలో మొత్తం 342మంది రైతుల నుంచి 15,161 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి, 52 లారీల ద్వారా మిల్లులకు తరలించినట్లు తెలిపారు. ఎలాంటి సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోలు పూర్తి చేసినందుకు ఇందిరా ను మండల తహశీల్దార్ గూగులోత్ దేవ సింగ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో లారీ ట్రాన్స్పోర్ట్ వెంకటరమణ, రాజలింగం సబ్ కాంట్రాక్టర్, ఏఈఓ జగన్, సీసీ సత్యనారాయణ, వెంకటమ్మ, భవాని, బుచ్చమ్మ, గీత, హమాలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు పట్టణంలో హనుమాన్ మండల మహా పడి పూజ

**- మండల మహా పడిపూజలో పాల్గొన్న హనుమాన్ మాలధారణ భక్తులు**



**ఆలేరు, మే 20( ప్రజాజ్యోతి):** ఆలేరు పట్టణంలో మంగళవారం హనుమాన్ భక్తుల సందడి నెలకొంది. ఉపేందర్ గురుస్వామి ఆధ్వర్యంలో బంద్రు సిద్ధులు స్వామి, బంద్రు శివ స్వామి ఇంట్లో హనుమాన్ మండల మహా పడి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి నూట యాభై మందికి పైగా హనుమాన్ స్వాములు హాజరయ్యారు. శంఖ నాదాలు, హారతులతో పూజా ప్రాంగణం భక్తిమయ వాతావరణంలో మునిగిపోయింది. ఈ కార్యక్రమంలో పంతం కృష్ణ, పత్తి వెంకటేష్, జల్లి మహేష్, ఆరే మోహన్ దాస్, కూతటి అంజన్, బంద్రు చంద్రం, రంజిత్ రెడ్డి, ఆలేటి ఎలందర్, మహేష్, ఎనగందులు వెంకటేష్ తదితరులు పాల్గొని పూజలను శోభాయమానంగా చేసారు.

# ఈఎస్ఐ డిస్పెన్సరీ ని ఆస్పత్రి స్థాయికి పెంచి,సొంత భవనం నిర్మించాలి..!

**- వైద్యాధికారికి బిఆర్ఎస్వి కార్మిక సంఘాల వినతి**





**మిర్యాలగూడ,మే 20, ( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ ఈఎస్ఐ డిస్పెన్సరీనీ ఆసుపత్రి స్థాయికి పెంచాలని, సొంత భవనం నిర్మించాలని కోరుతూ బిఆర్ఎస్వి కార్మిక సంఘాలు మంగళవారం డిస్పెన్సరీ ఎదుట నిరసన వ్యక్తం చేసి వైద్యాధికారి నాగేందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూమిర్యాలగూడ ఈఎస్ఐ డిస్పెన్సరీ అక్టోబర్ 23, 2013 న స్థాపించబడినది ఆనాడు కేవలం 5000 కార్డులతో మొదలై పరిసరాల్లో సిమెంట్ ఫ్యాక్టరీలు, రైస్ ఇండస్ట్రీస్, ఇతర ఇండస్ట్రియల్, షాపింగ్ మాల్స్ దినదిన అభివృద్ధి చెంది మిర్యాలగూడలో నేడు ఈఎస్ఐ కార్డ్ హోల్డర్ కార్మికుల సంఖ్య 50వేల వరకు చేరాయన్నారు. మిర్యాలగూడ ఈఎస్ఐ డిస్పెన్సరీ వరంగల్ జాయింట్ డైరెక్టర్ ఆధీనంలో ఉండటంతో ఈఎస్ఐ అవసరమైన మెడిసిన్స్ జాయింట్ డైరెక్టర్ ఆదేశాలతో అందించబడుతున్నాయన్నారు. గత సంవత్సర కాలం నుంచి ప్యానల్ హాస్పిటల్స్ కి రెన్యువల్ చేయక పానెల్ హాస్పిటల్ అందుబాటులోకి రావటం లేదన్నారు. దీంతో హాలియా, సూర్యాపేట, దామరచర్ల లో ఉన్న ప్యానల్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో పనిచేసే కార్మికులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. చిన్నచిన్న వైద్య అవసరాలకు కూడా సూర్యాపేట, హాలియా, సాగర్, దేవరకొండ సుదూర ప్రాంతాల నుంచి మిర్యాలగూడ డిస్పెన్సరీకి వచ్చి చికిత్స చేయించుకుని మందులు తీసుకొని వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈఎస్ఐ డిస్పెన్సరీలో గత 8 నెలల నుండి కనీస గ్యాస్, బిపి, షుగర్ మందులు కూడా అందుబాటులో లేక చాలామంది కార్మికులు అందుబాటులో లేని మందులను బయట డబ్బులు పెట్టి కొనుక్కునే పరిస్థితి ఏర్పడి చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఐపీ హాస్పిటల్లో వారు ఎమర్జెన్సీ సమయంలో వెళితే వారు చిన్నచిన్న సర్జరీలకు కూడా టెస్టుల పేరుతో అవసరమైన సర్జరీలకు వేల రూపాయలు ఫీజులు దండుకుంటున్నారు. ఇలా కార్మికుడు అన్ని రకాలుగా కేంద్ర ప్రభుత్వానికి డబ్బులు చెల్లించి ఈఎస్ఐ సదుపాయాలున్న ఐపీ, ఒపీ హాస్పిటల్లకు వెళ్తే అక్కడ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల కార్మికులు మానసికంగా ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. 50 వేల ఈఎస్ఐ కార్డులున్న మిర్యాలగూడ ఈఎస్ఐ డిస్పెన్సరిని డయాగ్నస్టిస్ సెంటర్ గా మార్చాలన్నారు. సుదూర ప్రాంతాల వారికి ఆయా ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న మంచి హాస్పిటల్లను ఈఎస్ఐ పానెల్ హాస్పిటల్ లుగా అవకాశం కల్పించాలన్నారు. ఈఎస్ఐ ఐపి హాస్పిటల్లలో ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు కల్పిస్తున్న క్యాష్ లెస్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మొహమ్మద్ నాజర్ అలీ మీర్జా, రైస్ మిల్లర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పట్టెం శ్రీనివాస్, సెక్రటరీ అహ్మద్ పాషా, హెచ్ఆర్పిడబ్లుఎఓ జిల్లా ఉపాధ్యక్షులు నజీర్, దశరథ, లక్ష్మీనారాయణ, మహమూద్, సుధాకర్, భూపతిరావు, వెంకట్రావు, నాగరాజు, లక్ష్మణ్, రైస్ మిల్ డ్రైవర్స్, వర్కర్స్ పాల్గొన్నారు

# ఆలేరులో రైల్వే అండర్‌పాస్,గ్రామాల్లో కల్వర్టులు పూర్తి చేయాలి:

**- సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్**

**- సమావేశంలో మాట్లాడుతున్న గోదా శ్రీరాములు**



**ఆలేరు, మే 20( ప్రజా జ్యోతి):** అభివృద్ధికి దూరంగా ఉన్న ఆలేరు పట్టణంలోని రైల్వే అండర్ పాస్, మండల పరిధిలోని గ్రామాలలో కల్వర్టులు పూర్తిచేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆలేరు మండల 12వ మహాసభ పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో కామ్రేడ్ పోతు ప్రవీణ్, చౌడబోయిన పరశురాములు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ ఆలేరు ప్రాంత అభివృద్ధిపై అధికార పార్టీ చేస్తోన్న హంగులు కేవలం మాటలకే పరిమితమని విమర్శించారు. ఇప్పటికీ ఆలేరు రైల్వే అండర్‌పాస్‌కు సంబంధించి గత పదేళ్లుగా టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వం కూడా పనులను వేగవంతం చేయడంలో విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. కొలనుపాక జైన దేవాలయానికి వెళ్లే మార్గంలోని పెద్దవాగు వర్షాకాలంలో ప్రయాణాలను అడ్డుకుంటుందని, అటువంటి గ్రామాల ప్రజలకు అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. గ్రామాల్లో కల్వర్టుల పనులు ప్రారంభం కాకపోవడం వల్ల రాబోయే వర్షాకాలంలో మరిన్ని ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందన్నారు. వెంటనే సర్వేలు నిర్వహించి, తగిన నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభించాలని మహాసభలో గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. జిల్లా యంత్రాంగం ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమవుతోందని విమర్శించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేశం మాట్లాడుతూ రైతులు ఐకెపి కేంద్రాల్లో నిల్వ పెట్టిన వేల క్వింటాళ్ల ధాన్యాన్ని కాంట్రాక్టర్లు తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. పైగా క్వింటాల్ కు 6-7 కిలోల తగ్గింపుతో ధరలు నిర్ణయించడం ద్వారా రైతులను మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ, ఇలాంటి దోపిడీకి అధికారులు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. పదిహేడు మంది సభ్యులతో కొత్త కౌన్సిల్‌ను ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా చౌడబోయిన కనకయ్య, సహాయ కార్యదర్శులుగా తెడ్డు ఆంజనేయులు, పొన్నబోయిన రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహాసభలో మాటూరు జానమ్మ, సార ఉదయ, గిరిబోయిన స్వామి, పోతు ప్రవీణ్ రాజు, కందుల మధు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్

**నాంపల్లి, మే,20(ప్రజాజ్యోతి)** బీ కార్మికులను బానిసలుగా చేసేటటువంటి లేబర్ కోడ్స్ ను తక్షణమే రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాంంపల్లి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయం నుండి ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తా వరకు నల్ల జండాలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. వారి లాభాల కోసమే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తుందన్నారు. ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసలుగా మారతారని అన్నారు. పనిగంటలు విపరీతంగా పెరుగుతాయన్నారు. కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలని స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అన్ని రంగాల కార్మికులు కవిత, లలిత, సునీత కవిత, విజయలక్ష్మి, అరుణ, సైదమ్మ, మరియమ్మ, ఎల్లయ్య సులోచన, రాములమ్మ, రామస్వామి, ఈరమ్మ, లక్ష్మణ్, వెంకటయ్య, స్వామి, సాయిలు, మంగి, జగతయ్య, బాల్కోటి, రవితేజ, పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ



**సంస్థాన్ నారాయణపురం, మే 20, (ప్రజాజ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా ప్రత్యేక ఉప కలెక్టర్ జయశ్రీ మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకాలను సరిగా ఉన్నాయా లేవా సరి చూశారు. ధాన్యాన్ని రైస్ మిల్లులకు సకాలంలో చేర్చాలని తెలిపారు. ఆమె వెంట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఆరై లు జుబేరుద్దీన్, పాండు తదితరులు పాల్గొన్నారు.

### సిసి రోడ్డు వేశారు....

## ర్యాంపు మరిచారు...



**చండూరు మే 20 (ప్రజా జ్యోతి):** నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ కేంద్రం ఒకటవ వార్డు భవాని శంకర్ నగర్ లో సిసి రోడ్లు వేసి ర్యాంప్ వేయడం మరిచారు. ఈ ర్యాంపు ఒకటవ వార్డు, ఏడవ వార్డుల మధ్య ఉండడం వల్ల ఇది మా పని కాదు అని రెండు వార్డుల మధ్య అర్ధాంతరంగా రాంపు పని నిలిచిపోవడం జరిగింది. ఈ రోడ్డు వెంట వచ్చి పోయే పాదాచారులు, ద్విచక్ర వాహనదారులు, పిల్లలు క్రిందపడి గాయాలపాలు అయ్యారు. సిసి రోడ్డు వేసి సంవత్సరాలు గడుస్తున్నా దీని గురించి పట్టించుకునే నాథుడే లేరని,ఎన్నికల సమయంలో వచ్చి పోయే నాయకులు, ఎన్నికల అనంతరం ఎవరు రారని వార్డు ప్రజలు అనుకుంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తక్షణమే ర్యాంపు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## ఘనంగా గుర్రం సత్యనారాయణరెడ్డి జన్మదిన వేడుకలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 20(ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం సత్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, నాయకులు ,కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి,స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ భవిష్యత్ లో రాజకీయంగా,వ్యాపారపరంగా మరింత వృద్ధిలోకి రావాలని అన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ఉపాధ్యాయుల శిక్షణను ప్రారంభించిన ఎంఈఓ కాటయ్య



### - విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధన ఉండాలని సూచన

**పాలక వీడు, మే 20(ప్రజా జ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ కార్యక్రమం ప్రారంభమైన విషయం తెలిసిందే ఈ కార్యక్రమంలో భాగంగా పాలకవీడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాలకవీడు మండలంలో పనిచేసే ఉపాధ్యాయులకు ఈనెల 20వ తారీకు నుంచి 24 వ తారీకు వం-కు ఐదు రోజుల వృత్యంతర శిక్షణా కార్యక్రమాన్ని పాలకవీడు మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించే శిక్షణా కార్యక్రమంలో పాల్గొనే ఉపాధ్యాయులు బోధనలో సులమతరంగా బోధించేందుకు వీలుగా విద్యార్థిని, విద్యార్థులకు సరళంగా అర్ధమయ్యే విధంగా బోధన అభ్యసన కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అందరూ శ్రద్ధతో పాల్గొని, విజయవంతం చేయాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు బోధన మెలకువలను, సరికొత్తగా బోధన పద్ధతులను నేర్చుకుని, ఆచరించి విద్యార్థుల యొక్క సర్వతముఖాభివృద్ధికి తోడ్పడే విధంగా బోధనా అభ్యసన ప్రక్రియలు జరగాలని, ఈ ప్రక్రియలో విద్యార్థులు చురుకుగా పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు మె లుకువలు నేర్చుకుని బోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ యూసుఫ్, ధర్మరాజు,బాబు, రాంబాబు, నాగరాజు, కిరణ్ కుమార్ పాల్గొని, మొదటి రోజు తెలుగు బోధన అభ్యసన ప్రక్రియలను, రకరకాల బోధన పద్ధతులను విశదీకరించి ఉపాధ్యాయులకు చక్కటి సూచనలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకవీడు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.

## దగ్గరుండి... ప్రక్షాళన పనులు పర్యవేక్షిస్తూ....!

### - రాత్రి వేళల్లో సబ్ కలెక్టర్ తో కలిసి పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, మే 20, (ప్రజాజ్యోతి ):** ఏళ్లుగా పాలకుల నిర్లక్ష్యంతో.. పుడుకుపోయిన మురికిని తొలగించేందుకు... నడుం బిగించిన ఎమ్మెల్యే నిశి రాత్రి అయినను... దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నాడు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన డ్రైనేజీ కాల్వల పూడికల తీత పనులను జిల్లా అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ అర్ ) సోమవారం రాత్రి పరిశీలించారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా మురుగు కాల్వల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, పెద్ద ఎత్తున పెరిగిన మొక్కలను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఆదేశించారు. మురుగు కాలవల్లో చెత్తాచెదారం నిల్వ కాకుండా ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకో వాలని సూచించారు. పట్టణ పారిశుద్ధ్యం విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మంటూ



ఈ సందర్భంగా ఎమ్మెల్యే హెచ్చరించారు. వారి వెంట తహసీల్దార్లు సంతోష్ కిరణ్, జవహర్ లాల్, మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ ఉన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట మే 20 ప్రజాజ్యోతి** రామన్నపేట మండలంలోని టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బద్దుల రమేష్ జన్మదిన వేడుక మరియు టిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు జాల అమరేందర్ రెడ్డి జన్మదిన వేడుకల కార్యక్రమం పట్టణ కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై జన్మదినం జరుపుకుంటున్న బద్దుల రమేష్ కి మరియు జాల అమరేందర్ రెడ్డి కి కేక్ కట్ చేసి శాలువలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీల దయాకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీలు సాల్వేరు అశోక్, గొరిగి నరసింహ ,ఎండి అమీర్ ,జిల్లా నాయకులు అంతటి రమేష్, ఎస్ కే చాంద్, యువజన విభాగం ,మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న ,పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు కోనూరు శ్రీనివాస్ ,మిర్యాల మల్లేశం, బొడ్డు అల్లయ్య, బాలగోని శివ ,గర్దాస్ విక్రమ్ బత్తిని, మహేష్ బొడ్డుపల్లి రాజు, బొలుగుల కృష్ణ మేడి కృష్ణ ,లవణం ఉపేందర్, ఎండి మోసబ్, నోముల లింగస్వామి ,గణేష్ మహేష్,, చెరుకు ఉపేందర్ ఎండి



అంజాద్ ,కొండగడప చింటూ, బత్తిని నాగరాజు,, కుక్కసాయి ,ఎండి ఆరిఫ్ ,బాబు శేఖర్ సంపత్ ,స్వామి రవి, సాయి ,మచ్చ గిరి తదితరులు పాల్గొనడం జరిగింది.